ఇండియన్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న ఇండియన్ హైస్కూల్ కరస్పాండెంట్ గోవింద రాజులు

ఖిలా వరంగల్: బుధవారం విడుదలైన పది ఫలితాల్లో వరంగల్ పుప్పాలగుట్టలోని ఇండియన్ హైస్కూల్ విద్యార్థుకు 100 శాతం ఉత్తీర్ణతతో 500 పైగా మార్కులతో ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల కరస్పాండెంట్ వన్నాం గోవింద రాజులు, ప్రిన్సిపాల్ ఉమాదేవి, వైస్ ప్రిన్స్‌పాల్ వికాస్ రాజ్ అభినందించారు.

లేసర్ టెక్నో స్కూల్ విద్యార్థినుల విజయ కేతనం

ఖిలా వరంగల్: వరంగల్ లేసర్ టెక్నో స్కూల్ విద్యార్థినులు బుధవారం విడుదలైన పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు లాస్య, శ్రీవర్షిణి, మేఘనను స్కూల్ కరస్పాండెంట్ హినాయత్ అలీ, ప్రిన్సిపాల్ ఎస్.రాజు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు పుష్పాగుచ్ఛాలు అందజేసి అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న లేసర్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ హినాయత్ అలీ

ప్రతిభకు చిరునామా రిషి స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న రుషి స్కూల్ కరస్పాండెంట్ రాజు

ఖిలా వరంగల్: పది తరగతి ఫలితాల్లో వరంగల్ ఎల్లం బజార్‌కు చెందిన రిషి స్కూల్ విద్యార్థులు 550 కంటే అత్యుత్తమ మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణతతో ప్రతిభ చాటారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డి.అశ్రిత, వాగ్దేవి, గమన, హాసిని, అనుర ఇరామ్, అమ్రిన్ కాటూన్, మిత్రవింద, సాహితి, సాయిశ్రీ, మేఘన, అక్షయ, శ్రీనిధి, మధునిక, స్నేహిత, శ్రీజ, శంకర్, సాయి రూపేశ్వర్, సవేశిన్, మణిసాయి, శంకర్, సాయి రూపేశ్వర్, అధిత్య, రియాజ్ అహ్మద్‌లను ఆ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తాచాటిన న్యూకౌటిల్యాస్ విద్యార్థులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కోడం శ్రీధర్, సబిత

ఖిలా వరంగల్: బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో వరంగల్ కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ ఎస్.ఎ. హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థులు 560 మార్కులతో కరీమాబాద్‌లో తమ సత్తా చాటి విజయ కేతనం ఎగిరేశారని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రీవల్లిక, వరుణ్‌లకు కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ప్రిన్సిపాల్ కోడెం సబిత పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

శ్రీనివాస్ గురుకుల్ విద్యార్థుల ప్రతిభ



చరణ్‌తేజ్ సాత్విక్ హాసిని హరిణి

హన్మకొండ అర్బన్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నగరంలోని బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ విద్యార్థులు ఉత్తమ మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిదురాల సోమరత్నం తెలిపారు. జె.చరత్‌తేజ్ (569), బి.సాత్విక్ (563),కె.హాసిని (559), కె.హరిణి (534) మార్కులతోపాటు ఏడుగురు విద్యార్థులు 500 పైగా, 13 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతోపాటు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ యుగంధర్, ఉపాధ్యాయులను అయన అభినందించారు.

పదిలో ఏకశిల విద్యాసంస్థల హవా

హసన్‌పర్తి: బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఏకశిల విద్యాసంస్థల హవా కొనసాగింది. పాఠశాలకు చెందిన వి.కృతిక 582 మార్కులు, డి.సహస్ర 578, సాకేత్‌కుమార్ 575 మార్కులు సాధించినట్లు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు అభినందించారు. సమావేశంలో ఏకశిల విద్యాసంస్థల యాజమాన్యవర్గ సభ్యులు కొండల్‌రెడ్డి, గౌరు సువిజారెడ్డి, దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ బాబా, కె.డీ. స్వరాజ్, భిక్షపతి, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి

ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

● టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్

హన్మకొండ అర్బన్ : కడిపికొండలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన స్థలంలో ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. పలివెల్పులలో నిర్మించిన టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ భవనాన్ని బుధవారం ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీవోస్ పక్షాన నిత్యం పోరాడుతున్నామని, ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను పలుమార్లు తీసుకువెళ్లామని అన్నారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన కడిపికొండ స్థలాన్ని హౌసింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, అన్నమనేని జగన్మోహన్‌రావు, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికేల రాజేష్, దాస్య నాయక్, అశోక్, అంజాద్ అలీ, రత్న వీరాచారి, సదానంద రావు, శ్యాంసుందర్, కత్తి రమేష్, గజ్జెల రామ్ కిషన్, బూరుగు రవి, తదితరులు పాల్గొన్నారు.



హౌజింగ్ సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న జగదీశ్వర్

'కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి'

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసి పాత చట్టాలను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం మే నెల మొత్తం కార్మిక మాస ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మే లో కూడా కార్మిక మాసోత్సవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. కరోనా కాలంలో కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని, నాయకుడు కేసీఆర్ అని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు చేసినట్లు గుర్తు చేశారు. బీమా సౌకర్యం కల్పించడంతోపాటు నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.

'పది'లో రామన్ విద్యార్థుల జయకేతనం

హన్మకొండ: పదవ తరగతి ఫలితాల్లో హనుమకొండలోని రామన్ స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని రామన్ స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. చిట్టి మోహిత్ రెడ్డి 571 మార్కులు, రేణుకుంట్ల విఘ్నేష్ కుమార్ 570, బొడ్డు సూర్య వైష్ణవి 564, వనం అంజన్ ప్రసాద్ 563, గంటా లాస్య రెడ్డి 563, జక్కు విశ్వక్‌సేన్ గౌడ్ 561 మార్కులు సాధించారని వివరించారు. 550కి పైగా మార్కులు 16 మంది సాధించారని, 72 శాతం మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం, ప్రిన్సిపాల్‌లు స్రవంతి, రజిత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం

ప్రోగ్రెస్ స్కూల్ విజయదుందుభి

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో చారిత్రక విజయాన్ని సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం స్కూల్ ఆవరణలో అభినందించారు. జీ తేజస్వినీ-564, కే.శశాంక్- 561, అర్జున్-555, విశ్వ చరణ్‌తేజ-550 మార్కులతో అద్భుత విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పరీక్షలు రాసిన 51మంది 100శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉందన్నారు. అందులో 32మంది విద్యార్థులు 500లకు పైగా, 17మంది 400లకుపైగా, ఇద్దరు విద్యార్థులు 300 మార్కులకు పైగా సాధించారని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మల్లాడి ఆశీష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ముదిరి నాగరాజు, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయసంకేతం చూపుడుతున్న విద్యార్థులతో ప్రభాకరరెడ్డి, డైరెక్టర్, వైస్‌ప్రిన్సిపాల్

భవిష్య పాఠశాల విద్యార్థుల విజయం

హన్మకొండ: పదోతరగతి ఫలితాల్లో హనుమకొండ కనుకదుర్గ కాలనీలోని భవిష్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో మెరుగైన మార్కులు సాధించారని భవిష్య పాఠశాల చైర్మన్ తీగల శ్రీధర్, డైరెక్టర్ జ్యోత్స్న తెలిపారు. ఎస్.సుశాంత 586 మార్కులు, ఎ.అర్జున్ 578, బి.రిషిక్ 577, వర్ధన్ 577, కె.గాయత్రి 573, డి.అనన్య 571, జి.వైష్ణవి 566, కె.శ్రీవల్లి 566, ఎం.సాయిశ్రీ 557 మార్కులు సాధించారని వివరించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ తీగల శ్రీధర్, డైరెక్టర్ జోత్స్న, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ తీగల శ్రీధర్

స్పెక్ట్రా స్కూల్ విద్యార్థుల జోష్



విద్యార్థులను అభినందిస్తున్న స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి రెడ్డి, ఉపాధ్యాయులు

హన్మకొండ: పదో తరగతి ఫలితాల్లో హనుమకొండలోని స్పెక్ట్రా స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇ.వైష్ణవి 578 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఇ.సహస్ర 558, ఎ.వరుణ్ తేజ 539 మార్కులు సాధించారని వివరించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రశాంతి రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలల పరిరక్షణ కేంద్రాల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి జయంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 95536 36900 లేదా 98661 98112 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

గోశాల ప్రారంభం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ బృందవన్ కాలనీ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ ఆవరణలో సిద్ధయోగీ స్వామి శ్రీచైతన్య ఆనంద మహారాజ్ జీ బుధవారం గోశాలను ప్రారంభించారు. కొలను సంతోష్ రెడ్డి, రావు పద్మ, గోశాల బాధ్యులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో సాకేత విద్యార్థుల సత్తా..



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

హసన్‌పర్తి: టెన్త్ పరీక్ష ఫలితల్లో భీమారంలోని సాకేత పాఠశాల విజయదుందుభి మోగించింది. పాఠశాలకు విద్యార్థులు ఆయేషా 557 మార్కులు, లక్ష్మీప్రసన్న 545 , శ్రీహర్ష 543, లక్ష్మీ సహస్ర 538, సుచరిత 530, సాయిశ్రీ 526, వరుణ్‌తేజ 523, టి.గీతిక 522, ఎస్.గీతిక 520, నిత్యశ్రీ 514, విశ్వక్ 506, కీర్తనశ్రీ 501 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వేణుగోపాలం, ప్రిన్సిపాల్ మంజుల, పాఠశాల ఇన్‌చార్జ్ అజీజ్‌పాషా, ఉపాధ్యాయులు సాయిప్రసాద్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థులకు ఉత్తమ మార్కులు

హన్మకొండ: పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారని హనుమకొండలోని శ్రీ చైతన్య స్కూల్ ఏజీ రాజేశ్వర్ రెడ్డి, కో ఆర్డినేటర్ శివ కోటేశ్వర్‌రావు తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. గట్ల సంజన 582 మార్కులు, గోనె తరుణి 581, గండు యశస్విని రెడ్డి 580, కె.అక్షర 577, డి.శృతి కీర్తన 577 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని వివరించారు. ఎలాంటి పరీక్షల్లోనైనా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటారన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంల అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ, పాఠశాల ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీసరస్వతి విద్యానికేతన్ విజయ దుందుభి

ఖిలా వరంగల్: వరంగల్ గిర్మాజీపేటకు చెందిన శ్రీసరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు పదిలో విజయ దుందుభి మోగించారు. పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన ఎం.సిద్దార్థరెడ్డి, నాగ శివాని, అక్షిత, సాధ్వికను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్త యుగేందర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్‌ఎం.లావణ్య అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రీష్మా, సంధ్య, జబీన్, భాగ్యలక్ష్మి, హరిణి, సంజన పాల్గొన్నారు.